


"ఒక్కసారి నవ్వవూ!"

దీనంగా, అమాయకంగా, ఆశగ చూస్తూ, ఒక అడుగు ముందుకేశాడతను.

ఆమెకోసం అతను పడిన ఆవేదన అపలేనిది.

కన్నవారిని కాదని, లోకాన్ని ఎదిరించి, బంధువులను దూరంచేసుకుని, ప్రేమించిన సతీష్‌తో వెళ్ళిపోయి – ఆమె పరాయిదైననాడు అతని మనసు విరిగిపోయింది. హృదయం నలిగిపోయింది.

కాని …… సతీష్ చేసిన అన్యాయానికి, గతిలేక అభిమానం చంపుకుని, పుట్టింటికి తిరిగివచ్చినప్పుడు అతను కరిగిపోయాడు.

పచ్చటి ఫాలభాగం ఎర్రటి కుంకుమ లేక కాంతివిహీనమైంది. మనిషి నీరసించిపోయింది. ఉత్సాహంలేదు. నోరు విప్పదు. కన్ను తెరవదు. ఆమె అలా క్రుంగి, కృశించి, నశించి పోవటం అతను సహించలేకపోయాడు.

ఆమెవాళ్ళు - తమ మాట లెక్క చెయ్యక, కులం గోత్రం లేనివాడితో వెళ్ళిపోయి, మొగుడంటూ వైధవ్యం కొని తెచ్చుకున్నందుకు అనుభవించమని – ఆమెను భరించవలసివచ్చిన బాధ్యతకు అక్కసు వెళ్ళగ్రక్కిన దుస్థితిచూసి నీరు కారిపోయాడతను.

ఆమెకు తనేదైనా సహాయం చెయ్యగలిగే పరిస్థితికోసం ఎదురుచూసిన అతను, తనతో ఆమె వివాహం జరిపించటానికి వాళ్లు అంగీకరించినప్పుడు, పొందిన ఆనందానుభూతి అవధి లేనిది.

• • •

ఒకసారి జీవిత సుఖాన్ని చవిచూసి, అందులోని మాధుర్యాన్ని సంపూర్ణంగా అనుభవించి కోల్పోయిన తరువాత బ్రతుకుపై రోత, సంసారంపై విరక్తి కలుగుతాయి.

పుష్ప జీవితంలో తగిలిన దెబ్బ తట్టుకోలేనిది అందర్నీ వదిలి వచ్చి, దైవం కంటే ఎక్కువగా సతీష్‌ను ఆరాధించి, జీవిత భాగస్వామినిగా, అతనిలో అర్ధభాగమై, కలిసిపోయిన పుష్ప అతని హఠాన్మరణానికి మూర్ఛపోయింది. నా అన్నవాళ్ళు తనని సతీష్‌ని చేసుకున్నందుకు, ఇతరుల కనికరంపై ఆధారపడి వుండవలసిన స్థితి యేర్పడింది. పుష్పకు చివరికి. కన్నవారి సానుభూతే కరువయింది. వారి ఆదరానికి, అభిమానానికి నోచుకోలేక పోయింది, పుష్ప జీవితానికి శాంతి ఎండమావిగా తయారైంది.

• • •

'పుష్పా! నీ భవిష్యత్తు గురించి యేమని నిశ్చయించుకున్నావు?'

'… … …'

'నిన్ను చేసుకోవాలని మొదటినుంచి యిష్టపడుతున్న నిర్మల్ యిప్పటికయినా, చేసుకోటానికి సిద్ధంగా వున్నాడు. రెండో పెళ్ళి తప్పేమీకాదు. మంచివాడు. అందం, డబ్బు అన్నీ వున్నాయి. ఏ అభ్యంతరం వుండదనుకుంటాను.'

"… … … …'

అన్నగారి ప్రశ్నకు తల వంచుకుంది.

'నిన్నడిగేదేమిటి? … నీ నిర్ణయ ప్రకారం చేసుకునే, ఇంతవరకూ తెచ్చుకున్నావు. మాపై ఆధారపడినందుకు, మా బాధ్యత తీర్చుకో

---

"జ్యోతి" చిన్న చిన్న కథల పోటీలో

మొదటి బహుమతి

(రూ. 50/-)

పొందిన కథ:

రచన:

సి. అన్నపూర్ణ

బి. ఎస్ సి. (ఫైనల్)

ఆర్. బి. వి. ఆర్. ఆర్.

విమెన్స్ కాలేజి,

నారాయణగూడ,

హైదరాబాదు.

---

వలసివుంది. కనుక మేము తీర నించినదాన్ని తిరస్కరించాలని శ గ్నా తప్పించుకోలేవు. ఏ గొడవా లే న్యకుండా కార్యం జరిపిస్తే, నీకే మంచిది. అపైన నీ యిష్టం.' కటువుగా మాట్లాడిన ఆయన గిరుక్కున లోపలికి వెళ్ళిపోయాడు.

● ● ●

అతని భవనంలో స. నిర్మల్‌తో వివాహం వైభవంగా జరిగిపోయింది. కూతురయినా కోడలయినా పుష్పే! నిర్మల్‌ని పెంచి పెద్దచేసిన యమ్మా పుష్ప కథ పని, ఆప్యాయంగా, ఆదరించింది. దగ్గరగా తీసుకుని ఎన్నో బోధించింది.

'పెళ్ళినాటి రాత్రి...! పుష్పను, అత్తగారి నగలతో అలంకరించి, ఆ యింటి కోడలి పదవి అప్పగించి, తన బరువు దించుకుంది ఆమె.

చెప్పిన ప్రతి పని యథాలాపంగా చేస్తున్న, పుష్పకి తన బాధ్యత యేమిటో అర్థం కాలేదు. ఆమె మనసు ... జరిగిపోయిన మొదటి వివాహపు సంఘటనలను నెమరువేసుకున్న, అతనికి అన్యాయం చేస్తున్నందుకు బాధపడుతోంది. ఆ జ్ఞాపకాలు ఆమెను మరింత అంధకారంలోకి తీసుకుపోతున్నాయి.

ఏం జరుగుతున్నదో, ఏం చెయ్యాలో తెలియని స్థితిలో గదిలోకి పంపబడింది.

తలుపులు మూసుకున్నాయి!

పుష్ప నిలబడిపోయింది

నిర్మల్ చూశాడు!

వెయ్యి కాంతుల వెలుగు అతని కళ్ళను చీకట్లు కమ్మింపచేసింది. నులువుకున్న కళ్ళు అతన్ని ...సం చెయ్యలేదు. ఏకాంతంలో దేవకాంత, అప్సరస, అతని సాన్నిధ్యంలో నిలబడి వుంది. ఆమె అతని సొంతమయిపోయింది. ఆమెపై సంపూర్ణాధికారం అతనికి లభించింది. ... ...ఒకప్పుడామె మరొకరి సొమ్ము విషయం అతని తలపుకు రాలేదు. ఆమె తనదని తలచుకోగానే, అతని శరీరం గగుర్పొడిచింది.

పుష్ప దించిన తల ఎత్తలేదు. మల్లెపందిరి మీదుగా కిటికీలోంచి వెన్నెల తొంగిచూసింది.

దగ్గరగావచ్చి కళ్ళల్లోకి చూస్తూ మళ్ళీ అడిగాడు.

'ఒక్కసారి నవ్వవూ?'

రెండు అరచేతుల్లోకి ముఖాన్ని తీసుకుని, ప్రేమగా ముఖంమీద ముఖంపెట్టి, మత్తుగా కళ్ళలో కళ్ళు పెట్టి చూస్తూ, ఆశగా పెదవులను పెదవులతో నొక్కాలని ప్రయత్నించిన నిర్మల్ బ్రతిమాలుతూ అడిగాడు.

అతను దగ్గరకు వచ్చినప్పుడు, కౌగిటిలో బంధించినప్పుడు, చిలిపి చేష్టలతో, మురిపించ ప్రయత్నించినప్పుడు, పుష్ప బెదిరిపోయింది. అప్పటి సతీష్ స్పర్శ, ఆమెనింకా వెన్నాడుతూనే వుంది. అతని స్థానంలో నిర్మల్ ప్రవేశించాడని గుర్తించేసరికి అంతా జరిగిపోయింది. ఆమె హృదయాక్రందన ఎవ్వరికీ వినిపించలేదు. ఆమె ధోరణికి కారణం అతను గుర్తించలేదు.

గది బయట పున్నమి విరిసింది; మల్లెలు వికసించాయి. పుష్ప కూడా నవ్వింది; ఇంకా నవ్వింది; గట్టిగా నవ్వింది; నిర్మల్ భరించలేనంతగా నవ్వింది. 'పుష్పా' అని అతడు భయంగా గట్టిగా అరిచాడు. ఇంకా, ఇంకా ఎక్కువగా, వెర్రిగా ఆమె నవ్వుతూనేవుంది.

□□□

*No worry for printing*

**Use Ganges Printing Inks**

**for**

**Fine & Best results**

Factories:

CALCUTTA, BOMBAY,

MADRAS, DELHI.

Stockists:

Guntur and Krishna District

for all varieties of papers.

Contact:

**Venkata Kanaka Durga**

**Paper & Stationery Mart,**

Gandhinagar,

VIJAYAWADA-3.